# మాయలు (గారడి), సోదె,

# శకునలు, మంత్రతంత్రాలు

ప్రాచీన కాలంలో గారడి మాయాజాలం మంత్రతంత్రాల వంటి క్షుద్రవిద్యలన నమ్మడం సర్వసాధారణమైన విషయం. తమ ప్రవక్తలు అధిపతులు చేసిన అద్భుతాలు దేవుని శక్తి ద్వారా జరిగిన కార్యాలని ఇశ్రాయేలీయులకు తెలుసు. అయితే, యితర మతాలకు చెందిన ప్రవక్తలు పూజారులు చేసిన కనికట్లకు, దేవుని నిజ ప్రవక్తలు చేసిన అద్భుత కార్యాలకు మధ్య వున్న వ్యత్యాసాలను లేఖన రచయితలు స్పష్టంగా చూపించారు. ఉదా: ఐగుప్తురాజు ఫరో కనిన కలల భావాన్ని యోసేపు దేవుని సహాయంతో వివరించాడు. ఫరో ఆస్థానంలోని మంత్రజ్ఞులు జ్యోతిష్యులు ఈ కలల భావాన్ని తెలియజేయలేకపోయారు (ఆది 41:1-36). ఆ తర్వాత  కాలంలో, ఐగుప్తు మంత్రగాళ్ళు కనికట్టు ప్రదర్శించి కర్రలను పాములుగా మార్చగలిగారు. అయితే, మోషే అహరోనులు అద్భుతం చేసి కర్రలను పాములుగా మార్చారు. ఈ పాములు మంత్రగాళ్ళు చేసిన పాములను మ్రింగివేశాయి. (నిర్గమ 7:8-13). ఇశ్రాయేలు దేవుని ఆధిపత్యం ఈ అద్భుతం ద్వారా వెల్లడైంది.

ఏలియా ప్రవక్త కూడ బయలు ప్రవక్తల శక్తి కంటే ఇశ్రాయేలు దేవుని శక్తి గొప్పదని  తెలియజేశాడు (1రాజులు 18:16-40).

మోషే ధర్మశాస్త్రం మంత్ర తంత్రాలను నిషేధించింది (లేవీయ 19:26).   ఈ ఆజ్ఞన ధిక్కరించి ఎవరైనా మంత్రతంత్రాల నాశ్రయిస్తే శిక్ష చాలా తీవ్రం (నిర్గమ 22:18:   ద్వితీ 18:10-13). ఇశ్రాయేలు తొలి రాజైన సౌలు ఫిలిష్తీ సైన్యాన్ని యెదుర్కోవడానికి భయపడ్డాడు. అయితే, దేవుని సహాయాన్ని అర్జించడానికి బయలు అతను ఎన్దోరులోని మంత్రగత్తెను ఆశ్రయించాడు 1 సమూ 28:4-20 చూడండి. ఉత్తర రాజ్య ప్రజలు (ఇశ్రాయేలు ప్రజలు) దేవుని పట్ల అవిధేయులై నక్షత్రాలను పూజించి మంత్రతంత్రాలను ఆశ్రయించి అషేరా ప్రతిమను బయలు ప్రతిమను పూజించి దేవుని ఆగ్రహానికి గురయ్యారు. దేవుడు వారిని అష్షూర ువారికి అప్పగించాడు. అష్షూరువారు వీరిని చెరగొనిపోయారు (2రాజులు 17:16-10).   ఆ తర్వాత, దక్షిణ రాజ్యాని పరిపాలించిన మనష్షే పాపం చేశాడు. నక్షత్రాలను గ్రహాలను పూజించడం మంత్రతంత్రాలను ఆశ్రయించడం జ్యోతిష్యాన్ని నమ్మడం మనష్షే చేసిన పాపం. మనష్షే తన స్వంత కుమారుణ్ణి సహితం బలి యిచ్చాడు. (2 రాజులు 21:4-7). మనష్షే చేసిన ఈ ఘోర పాపాలకుగాను యావత్‌జాతిపైకి దేవుని తీర్పు  ఆయన శిక్ష వచ్చాయి (2రాజులు 21:18-16). మోయాలు రాజైన బాలాకు ఇశ్రాయేలీయులను శపించడానకి

బిలామును కుదుర్చుకున్నావడు (సంఖ్యా 22:24 అధ్యాయాలు). అయితే, బిలాము యిచ్చి న జవాబు -యాకోబులో మంత్రము లేదు ఇశ్రాయేలులో శకునము లేదు (సంఖ్యా 23:23) .మాయాజాలం సోదెలు శకునాలు దురాత్మల సంబంధమైనవి క్రొత్త నిబంధన కూడ ప్రస్తావించింది. అపొస్తలుడైన పౌలు పనిపిల్లలోని దయ్యాన్ని వెళ్ళగొట్టినప్పుడు ఆమె సోదె చెప్ప లేకపోయింది.(అ.కా.16:16-19).

అపొస్తలుడైన పౌలు శరీరకార్యాల్లో మంత్రతంత్రాలను (అభిచారం) కూడ చేర్చాడు (గలతీ 5:20). ఒక 'మృగం' గారడీలు చేసే ప్రజలను మోసం చేయడాన్ని ప్రకటన గ్రంథకర్త తెలియజేస్తున్నాడు (ప్రకటన 13:11-15).

## వైద్యం, స్వస్థతలు

ప్రాచీన కాలంలోని వైద్యుల గురించి బైబిలు ఏం చెబ్తుంది ? అసా వ్యాధిగ్రస్తుడప్పుడు యెహోవాను ఆశ్రయించడానికి బదులు అతను వైద్యుల నాశ్రయించడమే అతని మరణానికి కారణమని 2దిన16:12 తెలియజేస్తుంది. గిలాదులో గుగ్గిలము ఏమియు లేదా? అక్కడ వైద్యుడును లేడా? నా జనులకు స్వస్థత ఎందుకు కలుగక పోవుచున్నది? అంటూ యిర్మియా ప్రశ్నిస్తున్నాడు (యిర్మియా 8:22).

పాత నిబంధన గ్రంథంలో దేవుడే స్వస్థత యిస్తున్నట్లు కన్పిస్తాడు (నిర్గమ 15:26: కీర్తన 41 :1-4: యిర్మియా 17:14: హోషేయ 6:1). దేవుని ప్రవక్తలు కూడ రోగులను స్వస్థపరిచారు (లేవీయ 13:1-3: 14:1-20). తాను గొడ్రాలినని బాధపడిన హన్నా దేవాలయానికి వెళ్ళింది: కుమారుడు కావాలని దేవుణ్ణి ప్రార్థించింది (1సమూ 1:1-18).

దేవుని ధర్మశాస్త్రం పట్ల చూసే అవిధేయతకు శిక్ష వ్యాధి అనీ (ద్వితా 28:21-23,27,29,34,35), విధేయతకు ప్రతిఫలం ఆరోగ్యమని (నిర్గమ 2 అధ్యాయం: 42:7: ప్రసంగి 8:10-13 : 9:2: యోహాను 9:1-7) పాత నిబంధనలోని కొన్ని దృష్టాంతాలు తెలియజేస్తున్నాయి. పాత నిబంధనలోని కొన్ని వ్యాధులున్న వారిని ఆచారరీత్యా అపవిత్రులుగా పరిగణించారు గనుక వీరు సర్వసమాజంలో కలిసివుండకూడదు (లేవీయ 13 అధ్యాయం: సంఖ్యా 12:9-14). ఆచారరీత్యా అపవిత్రులైనవారు శుద్ధీకణాచారాలను పాటించి పవిత్రులు కావలసివుంది. వారు పవిత్రులైన తర్వాతనే దేవాలయంలోనూ సర్వసమాజంలోనూ ప్రవేశించాలి (లేవీయ 14 అధ్యాయం).

యేసుకు ధర్మశాస్త్రంలోని ఆజ్ఞలు కట్టడలు నిధులు అన్నీ తెలుసు. ఆయనకు స్వస్థపరచే శక్తి కూడ వుంది. యేసు పదిమంది కుష్టురోగులను బాగుచేసినప్పుడు వారు దేవాలయానికి

వెళ్ళి శుద్దులు కావాలని వారితో చెప్పాడు (లూకా 17:1-16). తనకున్న డబ్బునంతా ఖర్చు చేసికొని అనేకమంది వైద్యుల నాశ్రయించినా గాని స్వస్థత చేకూరని స్త్రీని యేసు స్వస్థపరిచాడు (మార్కు 5:25-34). యేసు యూదేతరులను కూడ స్వస్థపరిచాడు (లూకా 4:23-29). గతంలో ప్రవక్తలు కూడ యిలాగే చేశారు (1రాజులు 17:1-24:2 రాజులు 5:14). యేసు యిలా చేయడం చూచి అనేకులు విస్మయం చెందారు.అయితే, దేవుడు అందరినీ ప్రేమిస్తాడని యేసు స్వస్థతలు తెలియజేస్తున్నాయి.

యేసుకాలంలో గ్రీకులు రోమన్లు ఆరోగ్యదేవతలను పూజించేవారు. ఆధునిక వైద్యం వాస్తవానికి ఈ గుళ్ళలోనే మొదలైంది. నాటు వైద్యం చిట్కాలు ఈ గుళ్ళలోనే పుట్టి పెరిగాయి. నక్క కాలేయాన్ని తినడం, కొన్ని రకాల పూలను కషాయం చేసి త్రాగడం - యిలాంటి చిట్కాలకు అసలు జబ్బుకు ఏ సంబంధం వుండదు.

వ్యాధి నుంచి స్వస్థత పొందడానికి దేవుణ్ణి నమ్మడం ప్రార్థించడం ఉపవసించడం ముఖ్యమని బైబులు బోధిస్తుంది. అయితే, బైబిలు గ్రంథం వైద్యులను వైద్యాన్ని పూర్తిగా కొట్టివేయడం లేదు. అపొస్తలుడైన పౌలు జతపనివాడైన లూకా వైద్యుడే (కొలొస్స 43:14). నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమింపవలెను అనే ఆజ్ఞ (లేవీయ19:18: లూకా 10:25-37) నేపథ్యంలో ఆధునిక వైద్యాన్ని దృష్టించాలి. వాస్తవానికి, రోగులను స్వస్థపరచుడి అని యేసు తన శిష్యులను ఆజ్ఞాపించాడు (లూకా 10-9). దేవుడు నరులను తన స్వరూపంలో సృజించడాని చెబ్తూ మానవ జీవితానికున్న యోగ్యతను ప్రతిష్ఠను బైబిలు ఎత్తి చూపుతుంది (ఆది 1:26). ఈ నమ్మకమే ఆధునిక వైద్యానికి కొండంత అండగా నిలిచింది.

బైబిల్లో కన్పించే అద్భుతాలు స్వస్థతలు దేవుని శక్తిని ఆయన ప్రేమను వెల్లడి చేస్తున్నాయి. దైవసంబంధమైన ఈ అద్భుతాలు స్వస్థతలు శాస్త్రీయమైన వివరణలు నివ్వవు. అయితే, యివి సృష్టికర్త సర్వాధిపతి అయిన దేవుని ప్రేమకు ఆయన దివ్యశక్తికి నమ్మకమైన నిదర్శనాలు.